# Official Spokesperson's response to a query about remarks by Chinese MFA Spokesperson on 29 September 2021 regarding the border situation

September 30, 2021

## సరిహద్దు పరిస్థితికి సంబంధించి 2021 సెప్టెంబర్ 29న చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ(ఎంఎఫ్ఏ) అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యల గురించి ఒక ప్రశ్నకు అధికార ప్రతినిధి స్పందన

సెప్టెంబర్ 30, 2021

**సరిహద్దు పరిస్థితికి సంబంధించి చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఎఫ్ఏ) అధికార ప్రతినిధి 2021 సెప్టెంబర్ 29న చేసిన వ్యాఖ్యల గురించి మీడియా ప్రశ్నకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

వాస్తవాలకు విరుద్ధంగా ఎలాంటి ఆధారాలు లేని అటువంటి ప్రకటనలను మేము తిరస్కరిస్తున్నామని కొద్ది రోజుల క్రితమే మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. చైనా పక్షం పెద్ద ఎత్తున సైనిక బలగాలను మోహరించడం, వారి రెచ్చగొట్టే ధోరణి అలాగే ద్వైపాక్షిక ఒప్పందాలన్నింటికీ విరుద్ధంగా యథాతథ స్థితిని మార్చడానికి ఏకపక్షంగా చేసిన ప్రయత్నాల కారణంగానే తూర్పు లద్దాఖ్‌లోని లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ) వెంబడి శాంతి మరియు ప్రశాంతతలకు తీవ్రమైన భంగం వాటిల్లింది. సరిహద్దు ప్రాంతాల్లో చైనా భారీ సంఖ్యలో బలగాలను అలాగే ఆయుధాలను మోహరించడాన్ని కొనసాగిస్తూనే ఉంది. భారత్ యొక్క భద్రతా ప్రయోజనాలను పూర్తిగా పరిరక్షించుకోవడం కోసమే మన సైనిక దళాలు చైనా చర్యలకు ప్రతిస్పందనగా ఈ ప్రాంతాల్లో తగినవిధంగా బలగాలను మోహరించాల్సి వచ్చింది. చైనా విదేశాంగ మంత్రి (ఎఫ్ఎం)తో ఈ నెలలో జరిగిన భేటీలో విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) ఉద్ఘాటించిన విధంగా, ద్వైపాక్షిక ఒప్పందాలు ఇంకా ప్రోటోకాల్స్‌కు పూర్తిగా కట్టుబడి ఉంటూనే, తూర్పు లద్దాఖ్‌లోని ఎల్ఏసీ వెంబడి మిగిలిన సమస్యలన్నింటినీ సాధ్యమైనంత త్వరగా పరిష్కరించుకునే దిశగా చైనా పక్షం కృషి చేస్తుందని మేము భావిస్తున్నాం.

**న్యూఢిల్లీ**

**సెప్టెంబర్ 30, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.